LVPEI

So that all may see

L V Prasad Eye Institute

పత్రికా ప్రకటన

**ఎల్విపిఇఐ అనంత్ బజాజ్ రెటీనా ఇన్స్టిట్యూట్ ప్రారంభించనున్న శ్రీ ఎం వెంకయ్య నాయుడు**

*అంతర్జాతీయ స్థాయి రెటీనా సంరక్షణ అందించడానికి బజాజ్ గ్రూప్*

*మరియు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ భాగస్వామ్యం*

*నివారించగల రెటీనా సంబంధిత అంధత్వ నిర్మూలన దిశలో ఒక భాగస్వామ్యం*

**మే 17, 2022, హైదరాబాద్: ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**లో అత్యుత్తమ శ్రేణి సంస్థ మరియు ప్రపంచ వనరుల కేంద్రం **అనంత్ బజాజ్ రెటీనా ఇన్స్టిట్యూట్** మే 18వ తేదీన అధికారికంగా ప్రారంభించబడుతుంది. కీర్తిశేషులు ఉంటుంది. ఈ ప్రారంభోత్సవం **భారతదేశ ఉపరాష్ట్రపతి గౌరవనీయ శ్రీ ఎం వెంకయ్య నాయుడు**, బజాజ్ కుటుంబ సభ్యులు, ఎల్విపిఇఐ సీనియర్ నాయకత్వ బృందం, మరియు భారత జాతీయ బాడ్మింటన్ జట్టు ప్రధాన జాతీయ కోచ్ **పుల్లెల గోపీచంద్** సమక్షంలో జరుగుతుంది. గౌరవనీయ ఉపరాష్ట్రపతి కార్యక్రమంలో వర్చువల్ గా హాజరవుతారని అంచనా.

దృష్టి వైకల్యానికి మరియు అంధత్వానికి అతి ముఖ్య కారణాలలో రెటీనా సంబంధిత వ్యాధులు ఉన్నాయి. రెటీనా కంటిలోపలి కాంతి-సున్నితత్వ పొర మరియు మన చుట్టూ ప్రపంచాన్ని మనం చూడటంలో ఒక కీలక పాత్ర పోషిస్తుంది. ఒకసారి దెబ్బతిన్నట్లయితే, అది పునరుద్ధరించలేని విధంగా దృష్టి కోల్పోతుంది. దృష్టి హాని కలిగించే రెటినా సంబంధిత సమస్యల కొన్ని ఉదాహరణలు డయాబిటిక్ రెటినోపతి, మాక్యులర్ డీజనరేషన్, రెటినల్ డిటాచ్మెంట్, రెటినిటిస్ పిగ్మెంటోసా మరియు ఇతర వంశానుగత రెటీనా వ్యాధులు, మరియు రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ. వార్షికంగా ఎల్విపిఇఐలో 100,000 కు పైగా రోగులను రెటీనా సమస్యలకొరకు పరీక్షిస్తున్నారు మరియు 20,000 కు పైగా రెటీనా శస్త్రచికిత్సలు చేయబడుతున్నాయి.

రెటీనా రంగంలో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ సాధించిన పురోగతిని, అందుబాటులో ఉన్న ప్రతిభ, అత్యాధునిక మౌలిక సదుపాయాలు మరియు సంస్థ ప్రపంచ ఖ్యాతిని పరిగణనలోకి తీసుకుని, రెటీనాకొరకు సమాజం ముంగిటి దగ్గరగా ఆధునిక రెటీనా నేత్ర సంరక్షణను తీసుకురాగల ఒక అత్యుత్తమ శ్రేణి సంస్థను ఎల్విపిఇఐలో రూపొందించాలని నిర్ణయం తీసుకోబడింది. ఈ సంస్థను రూపొందించడానికి మద్దతు నివారించగల అంధత్వ నిర్మూలనకు సమానంగా అంకితమైన ప్రసిద్ధ బజాజ్ కుటుంబంనుంచి వచ్చింది. అనంత్ బజాజ్ రెటీనా ఇన్స్టిట్యూట్ ఈ క్రింది అంశాలపై కేంద్రీకరిస్తుంది:

- అధునాతన రెటీనా సంబంధిత నేత్ర సంరక్షణా సేవలను సముదాయాల ముంగిటికి దగ్గరగా తీసుకురావడం మరియు వాటిని అందరికీ అందుబాటులో, భరించగలిగేటట్లు చేయడం
- అన్ని రకాల రెటీనా సంబంధిత వ్యాధులకు ప్రపంచ స్థాయి సంరక్షణ మరియు చికిత్సను ఇవ్వగల ఒక సంస్థగా తనను తాను నిరూపించుకోవడం

- రెటీనా వ్యాధులకు తాజా సాంకేతిక పురోగతులతో కూడిన మెరుగైన చికిత్సా ఎంపికలను రోగులకు అందించడం.

"అన్ని రకాల అంధత్వాలను నియంత్రించడానికి మరియు ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంనుంచి జటిలమైన కంటి వ్యాధుల చికిత్స మరియు పునరుద్ధరించలేని అంధుల పునరావాసంద్వారా అత్యుత్తమ శ్రేణి కేంద్రాలను మరియు ప్రపంచ స్థాయి వనరుల కేంద్రాలను అభివృద్ధిచేయడం ఎల్విపిఇఐ వ్యూహాత్మక కేంద్రీకరణ రంగాలలో ఒకటి. అనంత్ బజాజ్ రెటీనా ఇన్స్టిట్యూట్ అటువంటి ఒక కార్యక్రమం. వారి ఉదార మద్దతుకు బజాజ్ కుటుంబానికి మా కృతజ్ఞతలు," అన్నారు **డా ప్రశాంత్ గర్గ్, ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ.**

"కంటి ఆరోగ్యం, దానిని అందరికీ అందుబాటులోనికి తీసుకురావడంపట్ల అనంత్ బజాజ్ కు ఎంతో మక్కువ. ప్రజల జీవితాలలో ఒక మార్పు తీసుకురావడానికి అత్యాధునిక సాంకేతికతను దాతృత్వంతో మేళవించడం అనంత్ స్వప్నం. అనంత్ బజాజ్ దృష్టిని గుర్తిస్తూ, కేంద్రానికి అనంత్ బజాజ్ రెటీనా ఇన్స్టిట్యూట్ అని పేరుపెట్టినందుకు ఎల్విపిఇఐకి మేము ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. ఈ సహకారంద్వారా, ఎల్విపిఇఐ మరియు అనంత్ బజాజ్ రెటీనా ఇన్స్టిట్యూట్ సాధ్యమయినంత అత్యుత్తమమైన నేత్ర సంరక్షణను అందించడానికి లక్షలాది భారతీయులను చేరుకోవడానికి తమ వనరులను సమిష్టిగా సమీకరించారు," అన్నారు **శ్రీ శేఖర్ బజాజ్, బజాజ్ ఎలెక్ట్రికల్ లిమిటెడ్ అధ్యక్షులు మరియు మేనేజింగ్ డైరెక్టర్**

"ఒక అంతర్జాతీయ వనరుల కేంద్రం మరియు అత్యుత్తమ శ్రేణి సంస్థగా అనంత్ బజాజ్ రెటీనా ఇన్స్టిట్యూట్ తమ వ్యవస్థద్వారా ప్రత్యక్షంగా మరియు ఇతర సంస్థల సామర్థ్య అభివృద్ధిలో సహాయపడటం, శిక్షణా కార్యక్రమాలు మరియు రెటీనా సమస్యలవలన సంభవించే అంధత్వ నియంత్రణ లక్ష్యంగా పరిశోధనద్వారా పరోక్షంగా రెటీనా సంబంధిత వ్యాధుల క్షేత్రంలో కృషి వేగాన్ని పెంచగలుగుతుంది. ఈ భాగస్వామ్యానికై బజాజ్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ అధ్యక్షులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ శేఖర్ బజాజ్, శ్రీమతి పూజా బజాజ్ మరియు కుటుంబానికి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము," అన్నారు **డా రాజా నారాయణన్, డైరెక్టర్, అనంత్ బజాజ్ రెటీనా ఇన్స్టిట్యూట్.**

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 236 కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి

నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 21 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.

**బజాజ్ గ్రూప్:** 130 సంవత్సరాల క్రిందట స్థాపించబడిన "బజాజ్ గ్రూప్" మూలాలను బజాజ్ కుటుంబ పితామహుడు జమ్నాలాల్ బజాజ్ నుంచి గుర్తించవచ్చు. ఒక విజయవంతమైన వ్యాపారవేత్తే కాకుండా, జమ్నాలాల్ బజాజ్ ఒక స్వాతంత్ర సమర యోధుడు, మహాదాత మరియు మహాత్మాగాంధీకి అత్యంత సన్నిహితుడు. భారత స్వాతంత్రోద్యమంలో ఆయన ఒక ముఖ్య భూమిక పోషించారు. ఖాదీ, గ్రామీణ వికాసం, వెనుకబడ్డ జాతుల ఉద్ధరణ, మరియు ఇతర అంశాలకు మద్దతుగా అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారు. జమ్నాలాల్ జీ తదనంతరం, ఆయన జీవన మరియు వ్యాపార తత్వాన్ని ఆయన కుమారులు కమలనయన్జీ మరియు రామకృష్ణజీ విజయవంతంగా ముందుకు తీసుకుని వెళ్ళారు. ప్రధాన గాంధేయ విలువలపై నిర్మించబడిన బజాజ్ గ్రూప్ గర్వించదగ్గ ఒక వారసత్వాన్ని కలిగి ఉన్నది. వ్యాపారాన్ని మరింత విజయవంతమైన స్థాయికి పెంచి, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి దాతృత్వ వారసత్వాన్ని కొనసాగిస్తున్న రాహుల్ బజాజ్ ప్రస్తుతం గ్రూప్ నాయకత్వం వహిస్తున్నారు. ఈరోజు బజాజ్ గ్రూప్ భారతదేశంలో అత్యంత గౌరవింపబడుతున్న మరియు ప్రఖ్యాతిగాంచిన వ్యాపార సంస్థలలో ఒకటి. గ్రూపులో 36,000మంది ఉద్యోగులున్న 40 కంపెనీలు ఉన్నాయి. బజాజ్ ఆటో, బజాజ్ ఎలక్ట్రికల్స్, బజాజ్ ఫైనాన్స్, ముకుంద్, బజాజ్ అలియాన్స్, బజాజ్ ఫైన్సర్వ్, హెర్క్యులిస్ హోయిస్ట్స్ అందులో కొన్ని. సమాజంలో మాత్రం బజాజ్ ఒక కార్పొరేట్ గుర్తింపుకంటే ఎక్కువ. అది సామాజిక సాధికారతకు ఒక ఉత్ప్రేరకం. భారతీయుల సామూహిక స్పృహలో నివసించే రెండు సాధారణ పదాలలో దాని సద్భావన ప్రతిధ్వనిస్తుంది – హమారా బజాజ్.టర్నోవర్, లాభాలు మరియు ఉత్పత్తులు మరియు సేవలపరంగా గ్రూప్ ఉన్నత స్థానంలో ఉన్నప్పటికీ, పెరుగుదల, సాఫల్యత మరియు పురోగతుల నిజమైన కొలత బాలెన్స్ షీట్లు మరియు ఆర్థిక సూచికలకు అతీతంగా ఉంటుందని బజాజ్ గ్రూప్ విశ్వసిస్తుంది. అనేక దశాబ్దాలుగా తన 200+ ఎన్జీవో భాగస్వాములు మరియు సామాజిక పెట్టుబడులతో బజాజ్ గ్రూప్ కమ్యూనిటీల అవసరాలను తీర్చింది, గ్రామీణాభివృద్ధి, స్త్రీలు మరియు శిశు సంక్షేమం, విద్య, పర్యావరణ పరిరక్షణ, జాతీయ వారసత్వ పునరుద్ధరణ, పబ్లిక్ లైబ్రరీల ఏర్పాటు, హస్తకళల ప్రచారం మరియు మొత్తం సమాజ అభివృద్ధి కోసం ఆరోగ్యం, సైన్స్ మరియు టెక్నాలజీ రంగాలలో స్థిరమైన చొరవలను తీసుకుంటోంది. బజాజ్ గ్రూప్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కార్యకలాపాలు నైతిక, విలువ-ఆధారిత మరియు పారదర్శక పనితీరుకు పునాది వేసిన శ్రీ జమ్నాలాల్ బజాజ్ దార్శనికతద్వారా మార్గనిర్దేశం చేయబడుతున్నాయి.